# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- వేములవాడ పట్టణం, చందుర్తిలో ఇంటింటా ప్రచారం

వేములవాడ/కథలాపూర్/చందుర్తి, అక్టోబ ర్27: బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో సాధించిన ప్రగతిని చూసి మరోమారు పనిచేసే ప్రభుత్వానికి పట్టంకట్టాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోరారు. గ్యారంటీ లేని వారంటీలతో వస్తున్న కాంగ్రెస్ పార్టీ మాట లు నమ్మి మోసపోవద్దని.. మళ్లీ ఆ రోజులు రావద్దన్నారు. శుక్రవారం ఆయన చందుర్తి మండలంలోని ఎనుగంటి, బండపల్లి, మర్రిగడ్డ మూడపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, స్థానిక నేతలతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాల ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రచారానికి తరలివచ్చి బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రగతిని గుర్తు చేస్తూ, మెట్ట ప్రాంతమైన చందుర్తి మండలానికి గోదావరి జలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షే మ ఫలాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని స్పష్టం చేశారు. 60ఏండ్ల కాంగ్రెస్ హయాంలో నీళ్లు, కరెంట్ లేక అష్టకష్టాలు పడ్డామని వాపోయారు.



వేములవాడ: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు

### గులాబీ గూటికి చేరికల జోరు

ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడ సమక్షంలో తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ అడిగొప్పుల లక్ష్మితోపాటు గ్రామానికి చెందిన మహిళలు, యువకులు సుమారు 50మంది బీఆర్ఎస్‌లో చేరారు. అట్లాగే ఎన్గల్ గ్రామానికి చెందిన బీజేవైఎం సీనియర్ నేత గుంటి గంగాధర్, బోరుగాయ నవీన్‌తోపాటు 20మంది యువకులు, బండపల్లికి చెందిన 20మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా, జడ్పీ చైర్‌పర్సన్ నాల్యాకొండ అరుణ, రాఘవరెడ్డి, చల్మెడ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, ఎంపీపీ బైరగోని లావణ్య, పార్టీ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఆర్‌బీఎస్ డైరెక్టర్ బొప్ప వెంకన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, కోఆప్షన్ సభ్యుడు కమలాకర్, ఎంపీటీసీలు మాదాసు కవిత, దారం కావ్య శ్రీ, పెగ్గర్ల రమేశ్‌రావు, సర్పంచులు లింగంపల్లి స త్తయ్య, న్యాత విజయ, ఉప సర్పంచులు పులి మంజుల, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పుల్కం రవి, మాజీ సర్పంచులు సంటి బాపూరావు, జువ్వాడి అనిల్ రావు, గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల ఎల్లయ్య, వట్టి మల్ల లక్ష్మణ్, లింగంపల్లి తిరుపతి, బింగి స్వామి, దారం రాజు, కాపిల్ల శంకర్, సోష ల్ మీడియా కన్వీనర్ నీరటి కిరణ్, సీనియర్ నేతలు బైరగోని రమేశ్, ఈర్లపల్లి రాజు ఏరెడ్డి రాజిరెడ్డి, బద్ధం బాపురెడ్డి, సిరిగిరి సుధాకర్, లింగంపల్లి బాబు, కొండ లక్ష్మణ్, నర్సయ్య ఉన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధికి యువత ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చల్మెడ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడలోని ఆయన నివాసంలో కథలపూర్ మండలం చింతకుంటకు చెందిన సుమా రు 20మంది యువకులు, తక్కళ్లపల్లికు చెందిన 30మంది యువకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఆయ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ దేవేందర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బాలు, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రావు ఉన్నారు.

# మా మద్దతు బీఆర్ఎస్‌కే

- ఏకగ్రీవ తీర్మానం చేసిన సిరికొండ గౌడసంఘం సభ్యులు

కథలాపూర్, అక్టోబర్ 27 : మా మద్దతు బీఆర్ఎస్‌కేనని, కారు గుర్తుకే ఓటు వేస్తామని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శుక్రవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డికి తీర్మాన ప్రతిని అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు బాగున్నాయని, మరోసారి కేసీఆర్ సీఎం కావాలనే బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నామని సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం కథలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కాచర్ల లక్ష్మీరాజం బీఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, గుండారపు గంగాధర్, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్‌రావు, సర్పంచ్ గాండ్ల వీణ, స్వామి, ఎంపీటీసీ దొప్పల హైమావతి, జలేందర్, నాయకులు చీటి విద్యాసాగర్‌రావు, నాంపెల్లి లింబాద్రి, కల్లెడ శంకర్, రాయికంటి శేఖర్, ముజీబ్, పోతు రాజశేఖర్, ఆకుల నర్సయ్య, ఆనంద్‌గౌడ్, శ్రీధర్, స్వప్న, బుజ్జక్క, కిషోర్, రామాంజనేయులు, సంజీవ్, సాగర్, గణేశ్, నవీన్, గిరి, రాజు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న కథలాపూర్ మండలం సిరికొండ గౌడ సంఘం సభ్యులు, పాల్గొన్న బాపురెడ్డి, జడ్పీటీసీ



ఊరుతండాలో గిరిజన మహిళలతో ముచ్చటిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



మల్కపేటలో చల్మెడ నిర్మిస్తున్న రామాలయం పనులను పరిశీలిస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రాన్నే ముంచేస్తది

- మూడోసారి సీఎం కేసీఆరే
- ఎత్తయిన గుట్టల మధ్యన ప్యాకేజ్-9 నిర్మాణం అద్భు తం
- ₹3కోట్లతో చల్మెడ కుటుంబం రామాలయం నిర్మించడం హర్షనీయం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

కోనరావుపేట, అక్టోబర్ 27: రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలతోనే కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల ఝూటా మాటలు నమ్మవద్దని, రాష్ట్రాన్ని వారు ముంచేస్తారని హెచ్చరించారు. ప్రజలు ఆలోచించి గులాబీ పార్టీకి అండగా నిలిచి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కోనరావుపేట మండలంలోని ఊరు తండాలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తండా గిరిజన మహిళలతో కాసేపు ముచ్చటించారు. స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించిందని స్పష్టం చేశారు. ప్రధానంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్, పేద విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీలకు కుట్టు మిషన్, వృద్ధులకు దివ్యాంగులకు ఆసరా ఫించన్లు వంటి పథకాలు ఎక్కడా లేవని మహిళలకు వివరించారు. అంతేకాకుండా యువతకు లక్షల ఉద్యోగ అవకాశలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఇవన్నీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలో నుంచి వెళుతూ బస్టాండ్‌లో ఉన్న బురుజును చూసి మురిసిపోయారు. రజకార్ల పోరాటాలు, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. అప్పటి కాలంలో రాతితో కట్టిన బురుజు చెక్కుచెదరక పోవడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు తివర్ణ పతాకాన్ని బురుజును తీర్చి దిద్దిన తీరును అభినందించారు.

### పర్యాటక కేంద్రంగా మల్కపేట

మల్కపేట గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుకుందామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మల్కపేటలో (చెన్నమనేని రాజేశ్వర్ రావు) రిజర్వాయర్ కట్టపై ₹3కోట్లతో చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్మిస్తున్న రామాలయాన్ని సందర్శించారు. రాతితో కడుతున్న ఆలయ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఏడు ఎత్తైన గుట్టల మధ్యన ప్యాకేజ్-9 నిర్మించడం అద్భుతమన్నారు. ఒక వైపు రామాలయం, మరో వైపు మూడు టీఎంసీలతో జలకళ సంతరించుకున్న ప్యాకేజ్-9తో ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందనుందన్నారు. భవిష్యత్‌లో టూరిజం స్పాట్ కానుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో వేములవాడలో రాజన్నను దర్శించుకొని నేరుగా మల్కపేటలో రాముడిని దర్శించుకోనే విధంగా చల్మెడ కుటుంబీకులు ఆలయం నిర్మించడం హర్షనీయమన్నారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మల్యాల దేవయ్య, సర్పంచులు రాములునాయక్, శ్రీనివాస్, వంశీ కృష్ణరావు, ఆరె లత, ఉప సర్పంచ్ దొంతరవేని శ్రీనివాస్, మండల యువజన విభాగం అధ్యక్షుడు ముష్కం జీవనగౌడ్, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, ఆరె మహేందర్, మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ ఉన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం



పార్టీలో చేరిన యువకులతో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- అందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నాం
- రాయల్ రెడ్డీస్ యూత్ సభ్యులు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో చేరిక

వేములవాడ, అక్టోబర్ 27: రాష్ట్రంలో అభివృద్ధి బాగున్నదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతున్నదని, అందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నామని కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన రాయల్ రెడ్డీస్ యూత్ సభ్యులు స్పష్టం చేశారు. వేములవాడలోని చల్మెడ నివాసంలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయినపల్లి వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో రెడ్డి సంఘం యువకులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఉద్యోగులు, యువ రైతులు సుమారు 50మంది గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, కొత్తగా చేరిన యువకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలని కోరారు. అనంతరం ఆ యువకులు మాట్లాడుతూ, ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతోపాటు రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సాధించిన ప్రగతిని గమనించుకుంటూ ఎదిగామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై, బీఆర్ఎస్ చేరామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించుకునే క్రమంలో బీఆర్ఎస్ కుటుంబంలో భాగస్వామ్యం కావాలని, అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ నాయకత్వంలో విదేశీ పెట్టుబడులతో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుపుతున్నాయని, ఈ పరిణామం తమలాంటి యువకులకు ఎంతో ఉపయోగకరమన్నారు. పార్టీలో నూతనంగా చేరిన తాము వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని, వేములవాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ బీఆర్ఎస్ నాయకులుఎ మామిడిపెల్లి రవి, జీవన్ రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.